నేడు భద్రాద్రికి డిప్యూటీ సీఎం

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 21: భద్రాచలంలోని కేకే ఫంక్షన్‌హాల్‌లో గురువారం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పౌరసన్మాన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారు. సాయంత్రం 3.30 నుంచి 4.30 గంటల వరకు జరిగే పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి 4.30 గంటలకు రోడ్డు మార్గాన హైదరాబాద్ ప్రజాభవన్‌కు చేరుకుంటారు.

ఓసీ- 2 సైట్ ఆఫీస్‌లో మ్యాన్ వే ఏర్పాటు చేయాలి

మణుగూరు టౌన్, ఆగస్టు 21: కొత్తగా ఏర్పాటైన ఓసీ-2 సైట్ ఆఫీస్‌లో ఉన్న కార్మిక వర్గానికి ఒకే మ్యాన్‌వే ఉన్నందున మస్టర్ నమోదు సమయంలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, రెండో మ్యాన్‌వే ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి అన్నారు. ఈ మేరకు బుధవారం జీఎం కార్యాలయంలో ఎస్ఓటూ జీఎం శ్యాంసుందర్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్‌కుమార్, మస్తాన్, మునిగెల నాగేశ్వరరావు, ఆపరేటర్ ముకేశ్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ బత్తుల శ్రీనివాస్ ఉన్నారు.

ఉమ్రా యాత్రికులకు సన్మానం

టేకులపల్లి, ఆగస్టు 21: ఉమ్రా(మక్కా, మదీనా) యాత్రకు టేకులపల్లి నుంచి ముగ్గురు (మొహమ్మద్ ఫారూఖ్ దంపతులు, షేక్ ఖాజా) ఈ నెల 22న బయల్దేరనున్నారు. వీరిని బుధవారం స్థానిక ఉమర్ బిన్ ఖతాబ్ బైతుల్లా మసీదులో మత పెద్దలు సన్మానించి, దుస్తులు, ఇతరత్రా వస్తువులు అందజేశారు. మసీదు కమిటీ అధ్యక్షుడు హనీఫ్ తదితరులు పాల్గొన్నారు

రూణమాఫీపై దరఖాస్తుల వెల్లువ

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 21: రూ.2 లక్షలు రూణమాఫీ కాని రైతుల నుంచి బుధవారం స్థానిక రైతు వేదికలో దరఖాస్తులను వ్యవసాయ శాఖ అధికారులు స్వీకరించారు. తొలి రోజున 300కు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ స్వీకరణ కార్యక్రమం ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుంది. వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఏఈవోలు షాకీరా భాను, సాయి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Aswaraopeta Branch Rep. by its Branch Manager it is stated that **Smt. Kandrathi Mery,** W/o. Srinu, 44 years, House hold; R/o H.No. 4-49, Aswaraopeta village and mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

Vacant house place to an extent of 322.22 Sq.yards or 269.41 Sq.Mts in Sy.No.1186, 1187 relating to H.No.2-43 situated at Peraigudem village, Aswaraopeta Revenue village and Mandal, Bhadradri Kothagudem District, SRO limits of Kothagudem bounded by : **EAST :** Gramapanchayath Road 72'.6", **SOUTH:** Place of Narlapati Yesu 40 feet, **WEST :** Place of Vendor 72'.6", **NORTH:** Place of Narlapati Panasaiah & others 40 feet.

P.GANESH BABU
Advocate, Kothagudem.
Cell : 9849246278
Kothgaudem
Date:21-08-2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325792-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొత్తగూడెం టౌన్‌లో..

అన్నపురెడ్డిపల్లిలో..

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా

జిల్లా బంద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా.. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాలమహానాడు జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా బంద్ జరిగింది. విద్యాసంస్థలు, దుకాణాలు మూతపడ్డాయి. వర్గీకరణ వ్యతిరేకులు ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. - 'నమస్తే' నెట్‌వర్క్

చండ్రుగొండలో..

పాల్వంచలో..

నేడు రుణమాఫీపై ఆందోళనలు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు
గ్రీవెన్స్‌లో రుణమాఫీకి దరఖాస్తుల వెల్లువ
జిల్లాలో ఇప్పటివరకు 2,580 ఫిర్యాదులు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ) : రైతుల రుణమాఫీపై తీరొక్క మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు నాగలి పట్టిన రైతన్నలు నేడు పిడికిలి బిగించనున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ అందుకున్న రైతులు.. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు వదిలి బ్యాంకులు, సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేయడమే పనిగా పెట్టుకోవాల్సి వచ్చిందని దిగులు చెందుతున్నారు. ఈ క్రమంలో రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం బీఆర్ఎస్ నాయకుల నేతృత్వంలో రైతులు పోరుకు సిద్ధమవుతున్నారు. జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండలాల్లో రైతులు ధర్నాలు, నిరసనలు తెలిపేందుకు ప్రణాళికలు రూపొందించారు.

గ్రీవెన్స్‌లో దరఖాస్తుల వెల్లువ

కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతలుగా రుణమాఫీ చేసినా వేలాది మంది రైతులకు రుణమాఫీ కాని పరిస్థితి నెలకొంది. దీని నుంచి తప్పించుకునేందుకు సర్కారు ఎత్తుగడ వేసి గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసింది. ముందుగా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక ఫోన్ నెంబర్‌ను అందుబాటులో ఉంచింది. రైతుల తాకిడి ఎక్కువ కావడంతో అన్ని మండలాల్లో ఏవోల వద్ద గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. రెండు రోజుల నుంచి రుణమాఫీ కాని రైతులు కుప్పలు తెప్పలుగా గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు చేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2,580 మంది రైతులు ఫిర్యాదు చేశారు. ఇంకా వేల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉంది.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరకగూడెం, ఆగస్టు 21: ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని పలు పంచాయతీల్లో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రహదారులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం, సమత్‌మోతే, చొప్పాల, రేగుళ్ల, అనంతారం, పద్మాపురం ఆరు పంచాయతీల్లో సమస్యలపై సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కరకగూడెం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే అక్కడ రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగప్రసాద్, ఎంపీడీవో, అన్ని శాఖల డీఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

బస్సులను అడ్డుకుని ఆందోళన..

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని మాల, మాలఉప కులాల నేతలు డిమాండ్ చేశారు.

వ్యవసాయ శాఖలో బదిలీలు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 21 (నమస్తే తెలంగాణ): జిల్లా వ్యవసాయ శాఖలో సాధారణ బదిలీలు జరిగాయి. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న రవికుమార్‌ను అశ్వారావుపేటకు, అదే కార్యాలయంలో మరో ఏడీఏ లాల్‌చంద్‌ను ఇల్లందుకు బదిలీ చేశారు. ఇల్లందు ఏడీఏ వాసవీరాణిని ఖమ్మం, అశ్వారావుపేటలో పనిచేస్తున్న అష్జల్‌బేగాన్ని సిరిసిల్లకు బదిలీ చేశారు. మరిపెడ నుంచి శోభన్‌బాబు, సత్తుపల్లి నుంచి నర్సింహారావు జిల్లా కార్యాలయానికి ఏడీఏలుగా వస్తున్నారు. వీరంతా గురువారం విధుల్లోకి చేరతారు. వీరితోపాటు ఏవోలు, ఏఈవోలు కూడా బదిలీ అయ్యారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 21: ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను బుధవారం జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. విద్యార్థులను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. డీఈవో వెంకటేశ్వరాచారి, మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజశేఖర్ పాల్గొన్నారు.

క్లినికల్ శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 21: ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి కొత్తగూడెం సర్వజన హాస్పిటల్, భద్రాచలం, మణుగూరు,పాల్వంచ, అశ్వారావుపేట, ఇల్లందు, చర్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. పూర్తి ధ్రువపత్రాలతో ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

27న దివ్యాంగ పరికరాల శిబిరం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 21: దివ్యాంగుల పరికరాల, ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని ఈ నెల 27న ఆనందఖని పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా సమ్మిళిత విద్య కో ఆర్డినేటర్ ఎస్‌కె.సైదులు తెలిపారు. ఆనందఖని జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు చెందిన 18 సంవత్సరాల లోపు దివ్యాంగ పిల్లలు దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలని వివరించారు. ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్, ఉపాధ్యాయులు రామారావు, సత్యవాణి, సీత, శ్యామల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై స్పష్టమైన హామీ ఇవాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 21: జిల్లా పర్యటనకు వస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. విద్యారంగ సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బుర్ర వీరభద్రం కోరారు. ఆయన బుధవారం రామవరం ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో సమావేశమయ్యారు. స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని, వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై ఉప ముఖ్యమంత్రి స్పందించకపోతే.. ఆయనను ముున్ముందు అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. నాయకులు రామ్ చరణ్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

25న జిల్లాస్థాయి యోగాసన పోటీలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 21: భద్రాద్రి కొత్తగూడెం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఉదయం 8.00 గంటలకు స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జిల్లాస్థాయి యోగాసన పోటీలు ఉంటాయని బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 10-14 సంవత్సరాలలోపు వారిని సబ్ జూనియర్స్‌గా, 14-18 సంవత్సరాలోపు వారిని జూనియర్స్‌గా, 18-28 సంవత్సరాలలోపు వారిని సీనియర్స్‌గా, 28-35 సంవత్సరాల లోపు వారిని సీనియర్స్ గ్రూప్-'ఏ'గా, 35-45 సంవత్సరాలలోపు వారిని సీనియర్స్ గ్రూప్-'బీ'గా, 45 నుంచి 55 సంవత్సరాల వారిని సీనియర్స్ గ్రూప్-'సీ'గా పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఎంట్రీ ఫీజు రూ.100 ఉంటుందని తెలిపారు.

సీపీఐ నేతకు నివాళి

పాల్వంచ, ఆగస్టు 21: సీపీఐ జిల్లా సీనియర్ నేత సిద్ది వెంకటేశ్వర్లు రెండవ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తదితరులు బుధవారం కొత్తగూడెంలోని కార్యాలయంలో నివాళులర్పించారు. నాయకులు ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఖాతా పుస్తకాలు అందజేత

రామవరం, ఆగస్టు 21: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ ఉండాలన్న సీఎండీ ఉత్తర్వులతో వారికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఖాతాలను జీకే వోసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్ తెరిపించారు. ఖాతా పుస్తకాలను బుధవారం అందజేశారు. మేనేజర్ మురళి, ప్రాజెక్ట్ ఇంజినీర్ శ్రీధర్ పాల్గొన్నారు.

సెంట్రల్ కిచెన్ వద్దని ధర్నా

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 21: సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం వద్దంటూ బుధవారం ఉదయం కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి తరగతితో సంబంధం లేకుండా మెనూ ఛార్జీలు రూ.25 ఇవ్వాలని, 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను వివిధ కారణాలతో తొలగించకుండా ప్రత్యేక జీవో విడుదల చేయాలని, కోడిగుడ్డు సహా నిత్యావసర సరుకులను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మల్లికార్జున్, పుష్పవతి, సత్తెనపల్లి విజయలక్ష్మి, ప్రభావతి, మంగ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

ఇల్లెందు రూరల్, ఆగస్టు 21: హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషనరేట్ వద్ద ఆందోళనకు సిద్ధమైన కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ వారు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, నాయకులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, ఆలేటి సంధ్య, దయావతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఏడీఏ వాసవీరాణికి సన్మానం

ఇల్లెందు రూరల్, ఆగస్టు 21: ఇల్లెందు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్(ఏడీఏ) వాసవీరాణి బదిలీ అయ్యారు. ఆమెకు బుధవారం వీడ్కోలు-సన్మాన కార్యక్రమాన్ని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ సలహాదారు పులిగళ్ల మాధవరావు, డీసీసీబీ డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు బుధవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఏడీఏ లాల్‌చంద్, ఏవోలు సతీష్, రామకృష్ణ, ఏఈవోలు వంశీనాయక్, సందీప్, ప్రవీణ్, బీటీఎం రేవతి పాల్గొన్నారు.

తిరుపతయ్యకు నివాళి

సారపాక, ఆగస్టు 21: మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని గౌతంపురంలో బర్ల తిరుపతయ్య సంతాప సభను బుధవారం నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేశ్ హాజరై తిరుపతయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, ఎంబీ.నర్సారెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు, ఆర్.నాగేశ్వరరావు, వీరభద్రం, బయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజిని, కందుకూరి నాగేశ్వరరావు ఉన్నారు.

ఏటీఏ కమిటీ ఎన్నిక

పాల్వంచ, ఆగస్టు 21: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీఏ) మండల కమిటీని బుధవారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా సిద్దెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పడిగ మురళి, మరికొందరు సభ్యులుగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు బిజ్జా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు కలం సత్యనారాయణ, పోలెబోయిన అచ్చయ్య, పూనం రామకృష్ణ, జవ్వాజి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో తాపీ మేస్త్రీ ఆత్మహత్య

పాల్వంచ, ఆగస్టు 21: పట్టణంలోని మార్కెట్ ఏరియా(స్వాతి స్కూల్ పక్కన)కు చెందిన నారోగ వెంకన్న(51) బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు... తాపీ మేస్త్రీగా పనిచేస్తున్న ఇతడు, రెండేళ్ల క్రితం అప్పులపాలయ్యాడు. అవి తీర్చలేక భార్యాపిల్లలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. రాఖీ పండుగకు రోజున భార్యతో కలిసి ఆమె సొంత ఊరైన జూలూరుపాడు మండలం పాపకొల్లుకు వచ్చాడు. పాల్వంచ వెళ్తున్నట్లుగా చెప్పి, మార్కెట్ ఏరియాలోని ఇంటికి బుధవారం వచ్చి ఉరేసుకున్నాడు. అంతకు ముందుగా, హైదరాబాద్‌లోని తన పిన్ని కుమారుడికి వీడియో కాల్ చేసి, అప్పుల బాధ భరించలేకపోతున్నానని, ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పాడు. ఆయన పిన్ని కుమారుడి ద్వారా సమాచారం అందిన వెంటనే పాల్వంచలోని ఇంటి వద్దకు వెంకన్న సోదరులు వచ్చారు. అప్పటికే ఆయన మృతిచెందాడు.

పవిత్ర గోదావరిలో రామకోటి పుస్తకాల నిమజ్జనం

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 21: శ్రీసీతారామచంద్రస్వామిపై ఉన్న భక్తితో రాసిన రామకోటి పుస్తకాల నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో రామకోటి రాసిన పుస్తకాలను రెండు లారీల నిండా లోడ్ చేసి ప్రత్యేక పూజల అనంతరం కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ రామరథంతో పాటు రామకోటి పుస్తకాలను పవిత్ర గోదావరి నది వద్దకు ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు ఆ రామకోటి పుస్తకాలను పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం గావించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామకోటి పుస్తకాలు నిమజ్జనం చేసేందుకు వెళ్తున్న భక్తులు

నేడు బీఆర్ఎస్ ధర్నా

టేకులపల్లి, ఆగస్టు 21: రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రూ.రెండు లక్షల రుణ మాఫీ చేయాలన్న డిమాండుతో టేకులపల్లిలో గురువారం ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాబూనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. బోడు రోడ్డు సెంటర్‌లో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ధర్నాను పార్టీ శ్రేణులు, రైతులు జయప్రదం చేయాలని కోరారు.

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 21: స్థానిక తహసీల్ కార్యాలయం ముందు గురువారం ఉదయం 11.00 గంటల నుంచి ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు, రుణ మాఫీ కాని రైతులు జయప్రదం చేయాలని కోరారు.

సింగరేణిలో వన మహోత్సవం

మొక్క నాటుతున్న జీఎం జాన్ ఆనంద్

టేకులపల్లి, ఆగస్టు 21: వన మహోత్సవంలో భాగంగా సింగరేణి కోయగూడెం ఉపరితల గని, టేకులపల్లి హైటెక్ కాలనీ, జేకే ఉపరితల గనిలో బుధవారం ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ మొక్కలు నాటారు. ఇల్లెందు ఏరియాలో బుధవారం ఒక్క రోజులోనే 12,000 మొక్కలను నాటినట్లు చెప్పారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సౌరబ్ సుమన్, హరినారాయణ, శివశంకర్, గుర్తింపు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామవరం, ఆగస్టు 21: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో బుధవారం జీఎం శాలెంరాజు ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం జరిగింది. మొత్తం 11,970 మొక్కలను నాటారు. డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం (ఫారెస్ట్స్) వివేక్‌బాబు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 21: ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం బూత్ లెవల్ అధికారులు(బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహించాలని తహసీల్దార్ కృష్ణప్రసాద్ చెప్పారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు బీఎల్‌వోలతో కలిసి తహసీల్దార్ హాజరయ్యారు. బీఎల్‌వోలతో ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా నవీకరణపై శిక్షణ ఇస్తామన్నారు.

నేడు శ్రీ అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

గుండాల, ఆగస్టు 21: మండల కేంద్రంలో విగ్రహ దాత తిరుక్కోళ్లూరి వెంకటేశ్వర్లు (పట్వారి వెంకన్న) హరిప్రియ దంపతులు, విగ్రహ ప్రతిష్ఠ దాతలు మానాల శాంతమ్మ, భద్రయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మానాల వెంకటేశ్వర్లు, ప్రనీత్ కుమార్, రేగా ట్రస్టు పినపాక వారి ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని బుధవారం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. బ్రహ్మశ్రీ తీర్థ రామకృష్ణ శర్మ, ఆలయ అర్చకులు శ్రీరంగం సనత్‌కుమార స్వామి ఆధ్వర్యంలో ఏకాహ్నిక దీక్షతో బ్రహ్మణోత్తములచే పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నేడు భారీ శ్రీ అభయ ఆంజనేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

రామయ్యకు నిత్యకల్యాణం

స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 21: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం అర్చకులు స్వామివారికి నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

సెక్యూరిటీ అధికారి షబ్బీ రుద్దీన్‌కు వీడ్కోలు

మణుగూరు టౌన్, ఆగస్టు 21: మణుగూరు ఏరియాలో పనిచేసి ఆర్‌జీ-3కి బదిలీపై వెళ్తున్న సీనియర్ సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, షబానా దంపతులకి మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ ప్రైవేట్ గార్డుల ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం పాత జీఎం కార్యాలయ ఆవరణలో జరిగిన వీడ్కోలు సమావేశంలో ఏ, బీ, సీ రిలే గార్డులు మాట్లాడుతూ.. అందరితో స్నేహభావంతో ఉంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని దొంగతనాల నివారణలో ఉద్యోగ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. నాజర్‌పాషా, రామవతార్, సుధాకర్, షేక్ రబ్బాని, నర్సింహారావు, సుధీర్, విశ్వేశ్వరరావు, రాజనర్సు, శేఖర్‌బాబు, శ్రీనివాస్, వలిభేగ్, భరత్, ఖాసీం, రమేశ్ బాబు, యాకూబ్ పాషా, వై.వెంకటస్వామి, శంకర్ బాబు, వీరబాబు, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు ప